నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 10 | గురువారం, 11 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




2024 మే 13న భారత ప్రధాని నరేంద్ర మోదీ వారణాసిలో నిర్వహించిన భారీ రోడ్‌షో సందర్భంగా వాహనంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న దృశ్యం..





● లాంగ్ టైమ్ కెప్టెన్సీ..

స్పెషల్ స్టోరీ

# నరేంద్రుడి.. పుష్కరోత్సవం!

7

## భారత రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం

### సుదీర్ఘ ప్రధానిగా మోదీ రికార్డు.. 4,398 రోజుల నెహ్రూ రికార్డుకు బ్రేక్

### 12 ఏళ్లుగా భారత దేశాన్ని పరిపాలిస్తున్న అధినేత

ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్ ఆఫ్ ఇండియా.. దేశపరిపాలనకు గుండెకాయ లాంటిది. సచివాలయాలు ఎగ్జిక్యూటివ్స్‌కి అడ్డా ఐనప్పటికీ, కేంద్రమంత్రుల డ్యూటీచార్ట్‌లు, ప్రోగ్రెస్ రిపోర్టులూ ఖరారయ్యేది మాత్రం పీఎంఓలోనే. ఇండియన్ సివిల్ సర్వీస్‌కు చెందిన అత్యున్నతస్థాయి అధికారుల మకాం కూడా ఇక్కడే. కేంద్ర మంత్రిత్వశాఖల మధ్య సమన్వయం జరిగేది కూడా ఇక్కడే. దేశ గతిని నిర్దేశించే విధాన నిర్ణయాలన్నీ పీఎంఓలోనే డిజైన్ అవుతాయి. అవసరమైతే రాజ్యాంగాన్ని మార్చే హక్కు కూడా ప్రధాని చేతుల్లోనే ఉంటుంది. అమెరికా లాంటి అగ్రరాజ్యాల్లో ప్రెసిడెన్షియల్ సిస్టమ్ అమల్లో ఉంటే, ఇండియాలో మాత్రం ప్రైమ్ మినిస్టర్‌దే సూపర్‌పవర్. దటీజ్ ది బ్యూటీ ఆఫ్ ఇండియన్ డెమొక్రసీ. అటువంటి పీఎంఓకు దశాబ్దాలపాటు నేతృత్వం వహించే అవకాశం దొరికితే.. ఎస్ పీఎంవోకు ఇండియాకు లాంగ్‌టైమ్ కెప్టెన్సీ చేసిన ఘనత దక్కించుకుని ఒకేఒక్కడు అనిపించుకున్నారు నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ.

# భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం

### నేడే ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ప్రారంభం

4

### ఇది చరిత్రలో నిలిచిపోయే రోజన్న రేవంత్ రెడ్డి

### కార్యాలయాన్ని సాయంత్రం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం.. చరిత్రలో నిలిచే రోజు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం బుధవారం సాయంత్రం ప్రారంభంకానుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు పడనుందన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం ప్రారంభంకానున్నట్లు తెలిపారు.

# అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించండి



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మభ్యపెడుతున్నారని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. ముందు అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించి, మహిళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ మేరకు హరీశ్‌రావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు నెలలుగా జీతాలు అందక 62 వేల మంది అంగన్‌వాడీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నెలల తరబడి జీతాలు చెల్లించకుండా అంగన్‌వాడీలను వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుందని తెలిపారు. మహిళా మంత్రిగా ఉన్న సీతక్క సాటి మహిళల కన్నీటి గోస అర్థం చేసుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, సహాయకులకు రూ.2,200 వేతనం లభించేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650కు, మినీ అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్నిరూ.7,800కు, హెల్పర్ల వేతనాన్ని రూ.7,800లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించామని వివరించారు.


# నిరంతర విద్యుత్ సరఫరాకు స్టోరేజ్ గోడౌన్స్



**భువనగిరి:వాస్తవ తెలంగాణ** కనురెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరా నిలిచిపోకుండా.. అంతరాయాలు లేకుండా ఉండేందుకే కొత్తగా సబ్‌స్టేషన్లు, స్టోరేజ్ గోడెన్స్ ఏర్పాటు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా పవిత్ర పరిధిలోని భువనగిరి కేంద్రంలో టీజీ ఎస్పీడీసీఎల్ రూ.5.83 కోట్లతో నిర్మించిన సర్కిల్ కార్యాలయ భవనాన్ని మంగళవారం ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. భూదాన్‌పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో రూ.2.67 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను కూడా ఈ సర్కిల్ కార్యాలయం నుంచే రిమోట్ ద్వారా ప్రారంభించారు. భువనగిరి మండలం హనుమపురం గ్రామంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎదురుగా రూ.2.03 కోట్లతో నిర్మించనున్న స్టోర్ కాంప్లెక్స్‌కు, వలిగొండ మండలం నర్సాపూర్‌లో రూ.3.52 కోట్లతో చేపట్టనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

# జనావాసాల మధ్య అక్రమ బోరు తవ్వకంపై ఉద్రిక్తత

- ప్రభుత్వ బోరుకు 10 మీటర్ల దూరంలో కొత్త బోరు తవ్వకానికి స్థానికుల అడ్డుకట్ట
- అధికారుల జోక్యంతో పనులు నిలిపివేత.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- కాలనీవాసుల ఆందోళనతో సంఘటన స్థలానికి చేరుకున్న ప్రజాప్రతినిధులు
- వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ అధికారుల స్పష్టం






**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** జనావాసాల నడుమ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బోరు తవ్వకాలు చేపట్టేందుకు చేసిన ప్రయత్నం స్థానికుల నిరసనతో నిలిచిపోయింది. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరుకు అత్యంత సమీపంలో మరో బోరు తవ్వేందుకు యజమాని ప్రయత్నించడంతో సంజీవయ్య నగర్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చివరకు స్థానికుల ఆందోళన, ప్రజాప్రతినిధుల జోక్యం, రెవెన్యూ అధికారుల హెచ్చరికలతో బోరు తవ్వకాలను నిలిపివేశారు. కాలనీలో ప్రజల నీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సుమారు 12 సంవత్సరాల క్రితం 6 అంగుళాల బోరును ఏర్పాటు చేసింది. అయితే అదే బోరుకు కేవలం 10 మీటర్ల దూరంలో మరో 6 అంగుళాల బోరు తవ్వేందుకు యజమాని చర్యలు ప్రారంభించడంతో స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కాలనీ అధ్యక్షుడు యాదగిరి సంఘటన స్థలానికి చేరుకుని పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ బోరుకు సమీపంలో మరో బోరు తవ్వడం వల్ల భూగర్భ జలమట్టాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, కాలనీలోని ప్రజల తాగునీటి అవసరాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ తవ్వకాలను అధికారులు వెంటనే అడ్డుకోవాలని కోరారు. స్థానికుల అభ్యంతరాలను పట్టించుకోకుండా బోరు తవ్వకాలను కొనసాగించేందుకు యజమాని ప్రయత్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో రవి కుమార్ యాదవ్, యువ నాయకుడు గంగాధర్, కాశి విశ్వనాథ్, విజయ్ కుమార్ యాదవ్, స్థానిక కాలనీ మహిళలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి బోరు తవ్వకాలను అడ్డుకున్నారు. అంతేకాకుండా సంఘటన స్థలం వద్ద నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజల అభ్యంతరాలు, నీటి సమస్యలపై ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని అక్రమ బోరు తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని యజమానికి సూచించారు. దీంతో అక్కడ నెలకొన్న ఉద్రిక్తత కొంతవరకు తగ్గింది. అనంతరం సమాచారం అందుకున్న ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు, వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ బోరు తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు బోరు తవ్వకాలకు ఉపయోగిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. అధికారుల హెచ్చరికలతో బోరు తవ్వకాలకు వచ్చిన యంత్రాలు, వాహనాలు అక్కడి నుంచి వెళ్లిపోయాయి. దీంతో కొంతసేపు ఉద్రిక్తంగా మారిన వాతావరణం సద్దుమణిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భూగర్భ జలాల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, వాల్టా చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యాదగిరి, రవి కుమార్ యాదవ్, యువ నాయకుడు గంగాధర్, కాశి విశ్వనాథ్, విజయ్ కుమార్ యాదవ్, కాలనీ మహిళలు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

**"భూగర్భ జలాల రక్షణ అందరి బాధ్యత"**

జనావాసాల మధ్య విచక్షణారహితంగా బోర్లు తవ్వడం వల్ల భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు అక్రమ బోరు తవ్వకాలను అరికట్టాలని, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడేందుకు అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఘట్‌కేసర్ సర్కిల్ -- నాగారం డివిజన్‌లోని ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్‌లో రూ.55 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం: పాల్గొన్నా తోట కూరా అజయ్ యాదవ్,




**ఘట్కేసర్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్‌లోని ఎలిఫెంట్ ఎన్‌క్లేవ్‌లో రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును బోడుప్పల్ మాజీ మేయర్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభి ంచారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు ముఖ్య మని, సమకూర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి, నాయకులు పంబాల రమేష్, జీవన్ రెడ్డి, పరవత్ రెడ్డి, మంచాల ప్రవీణ్, మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, పొట్ట శ్రీశైలం,భూమయ్య యాదవ్, బాల రాజ్ యాదవ్,అన్నంరాజు సురేష్, విఘ్నే శ్వర్, మహిపాల్ రెడ్డి, సోమిరెడ్డి,వినోద్ , సుమతి హరి దాసన్, కాలనీ ప్రెసిడెంట్ వాసు, ఆల్ కాలనీస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు , ఆల్ కాలనీస్ జన రల్ సెక్రెటరీ ప్రవీణ్ రాజు,కాలనీ కమిటీ సభ్యులు మరియుకాలనీవాసులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా అదృశ్యం




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులోని వివరాల ప్రకారం ఫిర్యాదుదారు జి రుక్మిణి తెలిపినది ఏమనగా తన కూతురు జి వర్ష వయస్సు 19 సంవత్సరాలు పారామెడికల్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం పూర్తి చేసుకుంది తర్వాత స్కిన్ కేర్ హాస్పిటల్ హై టెంషన్ రోడ్ కాప్రా యందు పార్ట్ టైం జాబ్ చేస్తుంది. తను రోజు డ్యూటీ కి వెళ్లి తిరిగి సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటికి వస్తుంది కానీ తేదీ 9. 6. 2026 నాడు రోజు మాదిరిగానే డ్యూటీ కి వెళ్ళింది కానీ తిరిగి ఇంటికి రాలేదు. ఫిర్యాదుదారు తన కూతురికి కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది తన కూతురి ఆచూకీ కోసం ఫిర్యాదుదారు చుట్టుపక్కల మరియు తెలిసిన వారి వద్ద వెతికిన ఎటువంటి సమాచారం లభించలేదు. ఫిర్యాదుదారు తన కూతురి వివరాలు ఈ క్రింది విధంగా తెలిపినది ఎత్తు ఐదు ఫీట్ల నాలుగు ఇంచులు, తెలుగు, ఇంగ్లీష్ , తమిళ్ , హిందీ మాట్లాడగలదు చివరగా ఇంట్లో నుండి వెళ్లిపోయే సమయంలో ఎల్లో కలర్ టాప్, వైట్ కలర్ ప్యాంటు ధరించినది. ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. అని పోలీస్ అధికారులు తెలిపారు.

## దిగ్విజయంగా నరేంద్ర మోదీ ప్రధాని గా 12 సంవత్సరాలు పూర్తి..

**ఎక్కువకాలం ప్రధానిగా రికార్డ్ సృష్టించినా నరేంద్రమోదీ**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానిగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి భారత ప్రధాని నరేంద్ర మోదీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. భారత దేశ ప్రజలకు మరింత కాలం ప్రధానిగా సేవలందించాలా దీవించాలని శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఎంపీ ఈటెల రాజేందర్ కోరారు.ఈ పూజా కార్యక్రమంలో కీసర మండలం బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ..




**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు... అదే విధంగా బుధవారం నిజాంపేట్ సర్కిల్ మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్ మరియు బొర్రా చందు గార్ల పుట్టినరోజు సందర్భంగా శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..

# శేరిగూడ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ..

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్..




**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండలం శేరిగూడ గ్రామంలో బుధవారం సర్పంచ్ నివేదిత ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా శంకర్ పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ పాల్గొని ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షాకాల ముందస్తు చర్యలపై చర్చించారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీటి ని అందించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ఓటర్ నమోదు కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, అధికారులు, సర్పంచులు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బదిలీపై వచ్చిన డిఇఓ రోహిణి విద్యాశాఖ అధికారిని సన్మానం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కు బదిలీపై వచ్చిన శ్రీమతి రోహిణి గారిని విద్యాశాఖ అధికారిణి ఆర్యవైశ్య మరియు మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలోబుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖను మరింత బలోపేతం చేయాలని కొరినమని తెలిపారు. అనంతరం శ్రీమతి రోహిణి, ఐజూ గారికి శ్రీ తోపాజీ అనంత కిషన్ తెలంగాణ రాష్ట్ర మహాసభ ప్రధాన కార్యదర్శి మరియు వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ కొంపల్లి విద్యాసాగర్ సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మరియు సంఘం ప్రధాన కార్యదర్శి నామా భాస్కర్ గుప్తా మరియు సంఘం కార్యనిర్వక కార్యదర్శి, జిల్లా పరిశ్రమల శాఖ సూపరింటెంట్ ఇరుకుల ప్రదీప్ గుప్తా పాల్గొని మర్యాద పూర్వక పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉచిత పబ్లిసిటీ ఎవరికి ఎవరి కోసం చేయాలి

## నేతలకు పబ్లిసిటీ చేసిన జర్నలిస్టుల కష్టాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రజలకు సమాచారం అందించే వారధిగా జర్నలిస్టులు నిస్వార్థంగా సేవలందిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల నేతల ప్రసంగాలను ఓర్పుతో, తమ అనుభవం మరియు మేధస్సుతో ప్రజలకు చేరవేస్తూ సమాజానికి కీలక సేవ చేస్తున్నారు.అయితే ప్రస్తుతం పలు రాజకీయ పార్టీల నేతలు మీడియా ద్వారా ఉచిత ప్రచారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల నాయకులు తరచూ ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ తమ అభిప్రాయాలను ప్రజలకు చేర్చేందుకు మీడియాపైనే ఆధారపడుతున్నారు.టీవీ రిపోర్టర్లు, దినపత్రికల విలేకరులు తమదైన శైలిలో నేతల ప్రసంగాలను ప్రజల ముందుకు తీసుకువచ్చి వారికి గుర్తింపు తీసుకువస్తున్నారు. అయినప్పటికీ ప్రకటనల విషయంలో మాత్రం రాజకీయ నాయకులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారనే ఆవేదన మీడియా వర్గాల్లో వ్యక్తమవుతోంది.పత్రికలు, మీడియా సంస్థలు ప్రకటనల ద్వారా ఆదాయం సమకూర్చుకోవాల్సిన పరిస్థితుల్లో యాడ్స్ సేకరణ లక్ష్యాలు నిర్దేశిస్తున్నా, అధికార పార్టీ అయినా ప్రతిపక్ష పార్టీ అయినా ప్రకటనలు ఇవ్వడంలో ఆసక్తి చూపడం లేదని పలువురు జర్నలిస్టులు వాపోతున్నారు. మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకు రాష్ట్ర స్థాయి నాయకులు కూడా ఉచిత ప్రచారంపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని చెబుతున్నారు.ఇక ప్రెస్‌మీట్లు నిర్వహించే సందర్భాల్లో కనీస సౌకర్యాలైన మంచినీరు వంటి ఏర్పాట్లు కూడా లేకపోవడం పట్ల విలేకరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భారీ హామీలు ఇచ్చే నాయకులు మీడియా ప్రతినిధుల పట్ల మాత్రం తగిన గౌరవం, సహకారం చూపడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.వేలల్లో, లక్షల్లో ఖర్చు చేసి ప్రచార పోస్టర్లు ఏర్పాటు చేసే నాయకులు, మీడియా ప్రకటనల విషయంలో మాత్రం మాయమాటలతో తప్పించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రజలకు తమ స్వరాన్ని చేర్చిన జర్నలిస్టుల సేవలను గుర్తించి, మీడియా పట్ల మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి."జర్నలిస్టుల సేవలను గౌరవించడం అంటే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లే" అనే అభిప్రాయం పలువురి నుంచి వ్యక్తమవుతోంది.

# ఐసీ-సేవాక్స్ 2026 ఐసీఎఫై టెక్, ఐఎఫ్హెచ్ఈ, హైదరాబాద్..







**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** హైదరాబాద్లోని ఐసీఎఫై టెక్ ( ఐ బి ఎస్ ), ఐఎఫ్హెచ్ఈ ఆధ్వర్యంలో లిలి"స్మార్ట్ ఎలక్ట్రానిక్స్, వీఎల్ఎస్ఐ, కృత్రిమ మేధస్సు (ఏ ఐ) మరియు కమ్యూనికేషన్ సిస్టమ్స్పై తొలి అంతర్జాతీయ సదస్సు. (ఐసీ–సేవాక్స్2026) ను 2026 డిసెంబర్ 15 మరియు 16 తేదీలలో, ఐసీఎఫై టెక్కు చెందిన ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్హెచ్ఈ హైదరాబాద్ వైస్–చాన్సలర్ (ఇన్–చార్జ్) ప్రొఫెసర్ టి. కోటి రెడ్డి బుధవారం మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రంగాలలో పరిశోధన, ఆవిష్కరణలు, అంతర్జాతీయ విద్యా సహకారాన్ని ప్రోత్సహించడంలో ఐసీఎఫై టెక్ హైదరాబాద్ కట్టుబాటుకు ప్రతీకగా ఐసీ–సేవాక్స్ 2026 నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సదస్సు స్మార్ట్ ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ సాంకేతికతలు, వీఎల్ఎస్ఐ, కృత్రిమ మేధస్సు (ఏ ఐ ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐ ఓ టీ), ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు ఆధునిక కమ్యూనికేషన్ నెట్వర్క్లపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. సదస్సు పోస్టర్ను ఆవిష్కరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, శాస్త్రవేత్తలు తమ నాణ్యమైన పరిశోధనా పత్రాలను సమర్పించి, జ్ఞాన మార్పిడిలో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. ఈ సదస్సు అంతరశాఖ పరిశోధనలకు, పరిశ్రమ–విద్యాసంస్థల భాగస్వామ్యానికి మరియు ఆవిష్కరణల ఆధారిత సాంకేతిక అభివృద్ధికి ప్రపంచ స్థాయిలో విశేషంగా దోహదపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఐసీఎఫై టెక్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎల్. నారాయణ మాట్లాడుతూ, ఈ సదస్సు నిర్వహణకు ముందడుగు వేసిన ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈ సి ఈ) విభాగాన్ని అభినందించారు. స్మార్ట్ ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ సాంకేతికతలు, వీఎల్ఎస్ఐ, ఏ ఐ, ఐ ఓ టీ, ఎంబెడెడ్ సిస్టమ్స్, కమ్యూనికేషన్ నెట్వర్క్లలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ సదస్సు ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు మరియు పరిశ్రమల నుంచి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని చెప్పారు. అలాగే, కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (మైటీ) యొక్క ఎ2ం పథకం కింద స్థాపించబడిన అత్యాధునిక సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ సౌకర్యం ( కాంఫక్ ల్యాబ్), వీఎల్ఎస్ఐ డిజైన్ సెంటర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. సదస్సు యొక్క అంతర్జాతీయ ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, ఐసీ–సేవాక్స్ 2026 కన్వీనర్, ఆర్గనైజింగ్ చైర్ డా. అసిసా కుమార్ పనిగ్రాహి మాట్లాడుతూ, ఈ సదస్సు సెమీకండక్టర్ సాంకేతికతలు, వీఎల్ఎస్ఐ డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఐ ఓ టీ, కృత్రిమ మేధస్సు, సిగ్నల్ ప్రాసెసింగ్ మరియు తదుపరి తరం కమ్యూనికేషన్ నెట్వర్క్లలో పరిశోధన, ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా నిర్వహించబడుతోందని తెలిపారు. ఈ సదస్సు అంశాలు భారత ప్రభుత్వ "ఇండియా సెమీకండక్టర్ మిషన్" మరియు ఆధునిక ఎలక్ట్రానిక్స్, చిప్ డిజైన్ రంగాలలోని జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా రూపొందించబడినట్లు పేర్కొన్నారు. పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు, విధాన నిర్ణేతలు మరియు యువ ఆవిష్కర్తలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, అత్యాధునిక పరిశోధనలను ప్రదర్శించడానికి మరియు భారతదేశాన్ని సెమీకండక్టర్ ఆవిష్కరణలు, మేధోసాంకేతికతలలో ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా సహకారాలను పెంపొందించడానికి ఈ సదస్సు ఒక ఉత్తేజకరమైన అంతర్జాతీయ వేదికగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఐసీ–సేవాక్స్ 2026 జనరల్ చైర్ డా. కౌశిక్ మిద్యా మాట్లాడుతూ, స్కోపస్ సూచికలో నమోదైన ఏ ఐ పి కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్ ద్వారా ప్రచురణ అవకాశాలు, స్ సి ఐ సూచికలో ఉన్న జర్నల్తో కొనసాగుతున్న చర్చలు, పరిశోధనా పత్రాల సమర్పణకు సంబంధించిన ముఖ్యమైన గడువులు, నమోదు వివరాలు మరియు పాల్గొనే విధానాలను వివరించారు. పరిశోధకులు, రచయితలు మరియు పాల్గొనదలచినవారు సదస్సుకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం అధికారిక వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు.ఎసోసియేట్ డీన్ (రిసెర్చ్) డా. వి. శ్రీలలిత మాట్లాడుతూ, ఐసీఎఫై టెక్ హైదరాబాద్లో బలమైన పరిశోధనా వాతావరణం, జాతీయ స్థాయిలో నిధులు పొందిన పరిశోధనా ప్రాజెక్టులు, డాక్టరల్ కార్యక్రమాలు మరియు ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇచ్చే సంస్కృతి ఉన్నాయని పేర్కొన్నారు.

ఐసీ–సేవాక్స్ 2026 వంటి అంతర్జాతీయ సదస్సులు ప్రపంచవ్యాప్తంగా సహకారాలను పెంపొందించడానికి, జ్ఞాన మార్పిడికి మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలలో అత్యాధునిక పరిశోధనలను ప్రదర్శించడానికి విలువైన వేదికలుగా నిలుస్తాయని ఆమె తెలిపారు.

# కాప్రా లో వినూత్నంగా ముగ్గులు వేసి చెత్తా వేయరాదని హెచ్చరిక..





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** కాప్రా మండలం కాప్రా సర్కిల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం చెత్త ఎక్కువగా పడే జీవీపీ పాయింట్స్ క్లియరెన్స్ లో భాగంగా కాప్రా సర్కిల్ వివిధ జీవీపీ ప్రాంతాల్లో శుభ్రం చేసి ముగ్గులు వేసి ఇచ్చుట చెత్త వేయకూడదు అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టనైనది కుషాయిగూడ వాసవి శివ నగర్ ప్రాంతంలో సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్ రామకృష్ణ ఎస్ ఎఫ్ ఏ లక్ష్మి మరియు పారిశుద్ధ సిబ్బంది స్థానిక యువత పాల్గొన్నారు ఈ సందర్భంగా శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ప్రజలంతా వర్షాకాలంలో ప్రజలే అంటు వ్యాధులను ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని చెత్తను బయట పడవేయకుండా మీ వాణిజ్య వ్యాపార స్థలాల నుండి మరియు ఇళ్ల నుండి వెలువడే చెత్తా చెదారాన్ని మున్సిపల్ ఆటో వారికి మాత్రమే అందజేయాలని పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించాలని కోరారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం చెత్త ఎక్కువగా పడే జీవీపీ పాయింట్స్ క్లియరెన్స్ లో భాగంగా కాప్రా సర్కిల్ వివిధ జీవీపీ ప్రాంతాల్లో శుభ్రం చేసి ముగ్గులు వేసి ఇచ్చుట చెత్త వేయకూడదు అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టనైనది కుషాయి గూడ వాసవి శివ నగర్ ప్రాంతంలో సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్ రామకృష్ణ ఎస్ ఎఫ్ ఏ లక్ష్మి మరియు పారిశుద్ధ సిబ్బంది స్థానిక యువత పాల్గొన్నారు ఈ సందర్భంగా శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ప్రజలంతా వర్షాకా లంలో ప్రజలే అంటువ్యాధులను ఆరోగ్య సమ స్యలను దృష్టిలో ఉంచుకొని చెత్తను బయట పడవేయకుండా మీ వాణిజ్య వ్యాపార స్థలాల నుండి మరియు ఇళ్ల నుండి నిలబడి చెత్తాచెదారాన్ని మున్సిపల్ ఆటో వారికి మాత్రమే అందజేయాలని పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించాలని కోరారు.





# భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం

నేడే ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ప్రారంభం
ఇది చరిత్రలో నిలిచిపోయే రోజన్న రేవంత్ రెడ్డి
కార్యాలయాన్ని సాయంత్రం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

**వాస్తవ తెలంగాణ** భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం.. చరిత్రలో నిలిచే రోజు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం బుధ వారం సాయంత్రం ప్రారంభంకానుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు పడ నుందన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం ప్రారంభంకా నున్నట్లు తెలిపారు. కేవలం 6 నెలల్లోనే రికార్డు సమయంలో ఈ భవనం పూర్తైందన్నారు. ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ ఉండనుందని సీఎం తెలిపారు. ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చి దిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ప్రతీకగా ఫ్యూచర్ సిటీ మారబోతోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈరోజు సాయంత్రం 5:30 గంటలకు ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిం చనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. రూ.20 కోట్లతో 15 వేల చదరపు అడుగల విస్తీర్ణంలో ఈ భవన నిర్మాణం జరిగింది. ప్రారంభానికి ముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి నెట్ జీరో వనంగా ఈ గుర్తింపు పొందిన విషయం తెలిసిందే.


# బిల్డర్ల మామూళ్ల మాయాజాలంలో ఇంద్రేశం మున్సిపాలిటీ

## కలర్ ఫుల్ నిర్మాణాలకు జిల్లా అధికారులు విందు భోజనానికి వస్తారా....?

- ఇంద్రేశం మున్సిపాలిటీ అక్రమ నిర్మాణ బిల్డర్ల చేతిలో కీలుబొమ్మగా మారిందా
- అధికారులు నోటీసులతో కాలయాపన
- అధికారులు చర్యలు తీసుకునే లోపే పూర్తి కలర్ ఫుల్ నిర్మాణాలు
- జిల్లా అధికారుల స్పందన ఎప్పుడు
- మున్సిపల్ అధికారుల జేబులు మూడు పూవులు ఆరు కాయలుగా సాగుతుందని స్థానికంగా ప్రచారం
- ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు











**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపాలిలో ఇంద్రేశం మున్సిపల్ అధికారులు బిల్డర్ చేతిలో కీలుబొమ్మగా మారినట్లు స్థానిక ప్రచారం జోరందుకుంది. గత కొంతకాలంగా వివిధ పత్రికలలో వార్తలు వచ్చిన మున్సిపల్ అధికారులలో ఎటువంటి చలనం లేదు. అంతేకాకుండా మున్సిపల్ అధికారులను ముడుపుల మాయజాలాలతో మున్సిపల్ అధికారుల జేబులు మూడు పూవులు ఆరు కాయలుగా సాగుతుందని స్థానికంగా ప్రచారం జరుగుతుంది. స్థానికంగా మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానికంగా అపోహలు వెళ్ళు వెతుతున్నాయి . జిల్లా యంత్రాంగం వివిధ పత్రికల్లో వార్తలు వస్తున్నా చూస్తూ ఎటువంటి చర్యలు తీసుకపోవడంతో జిల్లా అధికారుల ప్రమేయం ఉ ందానే అపోహలు స్థానికంగా వెల్లువేత్తుతూన్నాయి . ఇంద్రేశం మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చిన కాలయాపనకే పరిమితం అవుతున్నాయి. నోటీసులు నెలలు గడుస్తున్నా అక్రమ నిర్మాలపై చర్యలు తీసుకోకపోవడంతో ఇంద్రేశం మున్సిపాలిటీ పై అనేక ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇంద్రేశం మున్సిపాలిటీలో పనిచేస్తుందా ఇంతకు అనే అపోహలు వెల్లువెత్తుతున్నాయి . అక్రమార్కులు గతంలో ఇంద్రేశం గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు తీసుకున్న జి ప్లస్ టు అనుమతులతో ప్రస్తుతం ఇంద్రేశం మున్సిపాలిటీగా మారిన పాత అనుమతులతో జి ప్లస్ 2 అనుమతి ఉండగా జి ప్లస్ ఫోర్ జి ప్లస్ ఫైవ్ కమర్షియల్ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు. ప్రధాన రహదారులపై కమర్షియల్ షెటర్స్ తో సహా నిర్మాణాలు చేపడుతున్న ఇంద్రేశం మున్సిపల్ అధికారులు తమకు ఏమి కనిపించినట్టు వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్న తాము నోటీసులు ఇచ్చాము అనే సాకుతో కాలయాపనతో నెలలు గడుస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంద్రేశం మున్సిపాలిటీ అక్రమ నిర్మాణాల బిల్డర్ల చేతిలో కీలు బొమ్మగా మారిందని ప్రచారం సాగుతోంది. ఇంద్రేశం మున్సిపల్ అధికారులు నోటీసులతో కాలయాపన చేయడంతో బిల్డర్లు తమ నిర్మాణాలు కలర్ఫుల్ గా నిర్మించి త్వరలో పూర్తి కానున్నాయి. ఇంద్రేశం మున్సిపాలిటీ దినా దినా అభివృద్ధి చెందడంతో ప్రజలు ఈ మున్సిపాలిటీకి ప్రాధాన్యత ఇవ్వడంతో అక్రమ బిల్డర్ల తమ ఇస్తారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ధనార్జనే ద్యేయంగా తమ ఇష్టా రాజ్యాన్ని మున్సిపాలిటీపై చెలాయిస్తున్నారు అనే అపోహలు వెలు వెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు చర్యలు గాని స్పందించకపోవడంతో స్థానికంగా అనేక అపోహలు వెల్లువెత్తుతున్నాయి, స్థానిక ప్రజలు ఈ అపోహలే నిజం అనుకునే ప్రమాదం ఉంది.

ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇంద్రేశం మున్సిపాలిటీ పై అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్ల పై చర్యలు తీసుకొని తమపై వస్తున్న అపోహలకు నిజం కాదని తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికంగా అనుకుంటున్నారు.

# మట్టిలోని మాణిక్యాలు....ఘనమైన ఫలితాలు....

## ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా కె.ఎం.పాండు మెమోరియల్ గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కాలేజ్...






**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** తాము పేదరికంలో జీవిస్తున్నా తమ పిల్లలు మాత్రం ఉన్నత చదువులు చదవాలని ఆలోచించే తల్లిదండ్రులు అప్పు చేసి మరి ఫీజులను చెల్లిస్తూ చదివిస్తుంటే, మరికొందరు తల్లిదండ్రులు మాత్రం తమకు ఉన్నత దాంట్లో పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలను కుంటారు మరి కొంతమంది. ఇలాంటి వారికే వరప్రదాయనిగా మారింది "కెఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల – కుత్బుల్లాపూర్". మొట్టమొదటిసారిగా ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్దులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే ఆ ప్రజా నాయకుడి తపన, ప్రైవేట్ కళాశాల దీటుగా ఆ ప్రభుత్వ కళాశాలలో అందు తున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధనా విధానం వెరిసి నేడు ఇంతటి విజయాన్ని చేకూర్చి పెట్టాయి.

**కళాశాల ఏర్పాటు ఉద్దేశ్యం....**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు ఉన్నతమైన వృత్తి విద్యను అందించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ కేపీ.వివేకానంద్ తన సొంత నిధులతో వారి తండ్రి అయినా కె.ఎం.పాండు జ్ఞాపకార్థం నిర్మింపచేసి 17, ఆగస్ట్ 2023 ప్రారంభోత్సవం చేసుకోగ మొదటి విద్య సంవత్సరంలో 368 విద్యార్థులతో ప్రారంభమైన ఈ కళాశాల 2025 – 2026 విద్యా సంవత్సరం నాటికి 926 మంది విద్యార్థులతో "ఇంతింతై వటుటింతై" అన్నట్టుగా ప్రతి విద్యా సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెరుగుతూ ఇతర ప్రభుత్వ కళాశాలలకు దిక్సూచిగా మారింది "కెఎం. పాండు మెమోరియల్ గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కళాశాల – కుత్బుల్లాపూర్".

**వినూత్నమైన వృత్తి విద్యా కోర్సులు.... ఉపాధి కల్పనే లక్ష్యం....**

కళాశాల ప్రారంభమైన మొదటి విద్యా సంవత్సరం నుంచే లైఫ్ సైన్సెస్ కోర్సులతో పాటు ఉపాధిని కల్పించే కోర్సులను విద్యార్థులకు అందజేస్తూ కళాశాల మంచి పేరు గడిచింది. వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా బైపిసి, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఇసి కోర్సులతోపాటు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ( ఎంపిహెచ్డబ్ల్యు ), మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎం.ఎల్.టీ), కంపెనీ సెక్రటరీ (సిఎస్), ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఈటీ), ఫార్మా టెక్నాలజీ వంటి కోర్సులను అందిస్తుండటంతో విద్యార్థుల ప్రవేశాలు ఘననీయంగా పెరిగాయి. గత విద్యా సంవత్సరంలోప్రవేశపెట్టిన ఫార్మా టెక్నాలజీ కోర్సులోనూ 98% విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రైవేట్ కళాశాలలకు ఏ మాత్రం తీసుకోవంటూ నిరూపించారు.

**మట్టిలో మాణిక్యాలు...ఘనమైన ఫలితాలు....**

విద్యాభ్యాసంలో తమ పేదరికం ఎప్పటికీ అడ్డు కాదు అంటూ ఈ కళాశాల విద్యార్థులు 2026వ సంవత్సరంలో సాధించిన ఫలితాలే నిదర్శనం. ఈ క్రమంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సులో జీ. భాగ్యశ్రీ (981) మార్కులు సాధించగా, ఎం.ఎల్.టీ కోర్సులో కే. పూజిత (970) మార్కులు సాధించగా, కంపెనీ సెక్రటరీ కోర్సులో ఏ. అక్షయ (966), టీ.రోషిని (966) మార్కులు సాధించగా, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులో ఎం. లిఖిత (943), పి. శ్రీహరి (936) సాధించగా, ఎంపీసీ – 2 లో 1000 మార్కులకు గాను పి. జోష్ణ (981), వి.వర్షిత (951), వడ్ల వర్షిత (940) సాధించగా, బైపిసి–1 లో 470 మార్కులకు గాను వాలియా జబీన్ (428) సాధించగా, సిఇసి – 2 లో 1000 మార్కులకు గాను బి. సంజన (839) మార్పులను సాధించగా, హెచ్ఈసి–2 లో 1000 మార్కులకు గాను కె. మాలతి(882) మార్కులు సాధించారు.

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సత్కారం...**

ఉత్తమ ఫలితాలతో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విద్యార్థులను బుధవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... విద్యాభ్యాసం ద్వారానే మనలోని అజ్ఞానాన్ని రూపుమాపవచ్చని నమ్మే మా నాన్నగారైన "కె. ఎం.పాండు" సంకల్పానికి నిదర్శనంగా ప్రతి నిరుపేద విద్యార్థులకు ఉపాధి కల్పనతో కూడిన ఉన్నత విద్యను అందించాలనే ధ్యేయంతో ఏర్పాటుచేసిన ఈ వొకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఇదేవిధంగా ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తును రూపొందించుకోవాలని ఆశీర్వదించారు. రానున్న రోజుల్లో నిరుపేద విద్యార్థులకు ఉపాధిని కల్పించే మరిన్ని కోర్సులను ప్రారంభించడంలో కళాశాల ప్రిన్సిపల్ లకు నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్యార్థుల ప్రవేశాలకు అనుగుణంగా అదనపు తరగతి గదులను నిర్మింప చేస్తామని, సుదూర ప్రాంతాల నుండి విద్యాభ్యాసం కోసం పాఠశాలకు వచ్చే కళాశాల సిబ్బంది, విద్యార్థుల కోసం బస్టాప్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేఎం.పాండు గవర్నమెంట్ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్, కళాశాల సిబ్బంది, వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ నారాయణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల కలలకు రంగులు అద్దే విద్యాలయాలు

## ప్లే స్కూళ్లు : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ....




**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** బుధవారం 130 – సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ ఎన్టీఆర్ నగర్ లో కరస్పాండెంట్ ఉపేందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సిద్ధార్థ స్మార్ట్ కిడ్స్ స్కూల్" ను బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, ట్రస్మా ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, టీయూడబ్ల్యూజె ఐజేయూ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బోరు తవ్వకాలకు రెవెన్యూ బ్రేక్

## స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఆర్ఐ కలీం
## బోరు తవ్వక యంత్రం సీజ్.. రూ 15 వేల జరిమానా విధింపు
## వాల్టా చట్ట ఉల్లంఘనపై కఠిన చర్యల హెచ్చరిక
## భూగర్భ జలాల పరిరక్షణలో రాజీ లేదన్న అధికారులు











**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** జనావాసాల మధ్య ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ చేపట్టిన అక్రమ బోరు తవ్వకాలకు రెవెన్యూ శాఖ అడ్డుకట్ట వేసింది. సంజీవయ్య నగర్ కాలనీలో ప్రభుత్వ బోరుకు కేవలం 10 మీటర్ల దూరంలో మరో బోరు తవ్వేందుకు చేసిన ప్రయత్నం స్థానికుల అప్రమత్తతతో నిలిచిపోయింది. స్థానికుల ఫిర్యాదు అందుకున్న ఆర్ఐ కలీం వెంటనే స్పందించి సంబంధిత రెవెన్యూ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించారు. అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించగా ప్రభుత్వ బోరుకు అత్యంత సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా బోరు తవ్వకాలు చేపడుతున్నట్లు గుర్తించారు. వెంటనే తవ్వకాలను నిలిపివేయడంతో పాటు బోరు తవ్వకాలకు వినియోగిస్తున్న యంత్రం, వాహనాన్ని సీజ్ చేశారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన నిర్వాహకులపై భారీ జరిమానా కూడా విధించారు. అధికారుల చర్యలతో అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగాయి. కాలనీలో ప్రజల తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం సుమారు 12 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన 6 అంగుళాల బోరుకు అత్యంత సమీపంలో మరో బోరు తవ్వడం వల్ల భూగర్భ జలమట్టాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీ అధ్యక్షుడు యాదగిరి నేతృత్వంలో స్థానికులు తవ్వకాలను అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సూచించారు. దీంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా నివారించగలిగారు. ఈ సందర్భంగా ఆర్ఐ కలీం మాట్లాడుతూ, "భూగర్భ జలాలు ప్రజలందరి ఉమ్మడి ఆస్తి. వాటి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. వాల్టా చట్టం, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ బోరు తవ్వకాలు చేపట్టే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని స్పష్టం చేశారు. స్థానికుల చొరవ, రెవెన్యూ శాఖ తక్షణ స్పందనతో అక్రమ బోరు తవ్వకాలు నిలిచిపోవడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు యాదగిరి, రవి కుమార్ యాదవ్, యువ నాయకుడు గంగాధర్, కాశీ విశ్వనాథ్, విజయ్ కుమార్ యాదవ్, కాలనీ మహిళలు, స్థానికులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి సర్పంచ్ పామేనా అంజమ్మ..









**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 10** సమిష్టి కృషితోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ పామేనా అంజమ్మ అన్నారు చౌటకూర్ మండల పరిధిలోని తాడు దాన్ పల్లి గ్రామం లో బుధవారం గ్రామ సభ నిర్వహించారు ఈ గ్రామ సభకు మండల ఎంపీడీవో కే శంకర్ నాయబ్ తాసిల్దార్ అనుదీప్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిశుభ్రమైన నీరు పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు నిర్లక్ష్యం వద్దు పంచాయతీ సెక్రటరీ డా. సిద్ధమ్మ వర్షాకాలంలో సిజనాలు వ్యాధులు రాకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సిద్ధమ్మ సూచించారు పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని త్రాగునీరు చర్యలు తీసుకోవాలని కోరారు తడి చెత్త పొడి చెత్త ప్రమాదకర వ్యర్థాలను వేరువేరుగా అందించాలని పంచాయతీ కార్యదర్శి సిద్ధమ్మ సూచించారు అనంతరం గ్రామస్తులకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ మౌలానా వీఆర్వో ఈశ్వర్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు మంగమ్మ అంగన్వాడి టీచర్ మంజుల వార్డు సభ్యులు భానుచందర్ జయమ్మ రసూల్ ఎర్రోళ్ల రమేష్, బాల్రాజ్ యువత అధ్యక్షుడు కాశీనాథ్ రషీద్ అహ్మద్ ఇంతియాజ్ అనిల్ రమేష్ షఫీ మంజూర్ రఫీ దిన్ ఆస్మా గౌస్య బేగం శ్రీలత వీరమని పరిశోధ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ నగర్ కాలనీ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు..!

**రూ.90 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**నిధులు మంజూరు చేయించిన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి.**
**పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి.**





**మేడ్చల్ :వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం శివారు కాలనీలలోనూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి జీహెచ్ఎంసీ పరిధిలోని కాలనీలతో సమానంగా అభివృద్ధి చేయనున్నట్లుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని శ్రీ శ్రీ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు ఇటీవల ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు.దీంతో రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.90 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు.కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.కాలనీలో నెలకొన్న ఇతర సమస్యల పరిష్కారానికి కూడా కావాల్సిన నిధులను మంజూరు చేయించి పనులను చేయించేలా కృషి చేస్తానని రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఎస్. నాగ రాజు, అరురు కిషోర్ కుమార్, అప్పన శ్రీనివాస్, సల్లా ప్రభాకర్ రెడ్డి,ఇలేష్ యాదవ్, వై.ఎస్.ఎన్. మూర్తి, మల్లా రెడ్డి, శంకర్ గౌడ్, ఎం.వి.ఎస్. ప్రసాద్, జి. పుల్లా రావు, నారాయణ మూర్తి, జి. శ్రీనివాస్, వెంకట చారి, భాస్కర్ మరియు పల్లవి, అప్పన వెంకట కుమారి, హరి కుమారి, రాధ, స్వరూప, శోభ, అనంత పద్మ, జయమ్మ, వీరమణి,బి. అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# చింతలమానేపల్లిలో మళ్లీ పోడు వివాదం

**చింతలమానేపల్లి:వాస్తవ తెలంగాణ** కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలంలోని దిందా గ్రామంలో పోడు భూముల వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారి తీసింది. అటవీ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగం గా మంగళవారం అటవీ శాఖ అధికారులు భూముల్లో మొక్కలు నాటేందుకు వెళ్లగా, స్థానిక పోడు రైతులు అడ్డుకున్నారు. ఎఫ్ఆర్వో సుభాష్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది ట్రాక్టర్ల సాయం తో మొక్కలు నాటేందుకు యత్నించగా.. తమ సాగు భూముల్లో పనులు చేయొద్దంటూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇరు గ్రూపుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కొందరు గ్రామ స్తులు అటవీ శాఖ వాహనాల ముందు బైటాయిం చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపు లోకి తీసుకొచ్చారు. డీఎస్పీ వైహిదుద్దీన్, సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ కమలాకర్ ఆధ్వర్యంలో కొంత మంది పోడు రైతులను అదుపులోకి తీసుకుని కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్ కార్యాలయానికి తరలిం చారు. పోడు భూముల సమస్యపై కొంత కాలంగా రైతులు, అటవీ శాఖ అధికారుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి.

అధికారులు అటవీ భూముల ను పరిరక్షించే చర్యలు చేపడుతుండగా, రైతులేమో.. తాము తరతరాలుగా పోడు సాగు చేస్తున్న భూము లపై హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అటవీ అధికారులు మహిళలు, వృద్ధులను సైతం చూడకుండా తమపై బలప్రయోగం చేసి అక్కడి నుంచి తరలించారని రైతులు ఆరోపించారు.



## • లాంగ్ టైమ్ కెప్టెన్సీ..

# నరేంద్ర మోదీ.. పుష్కరోత్సవం!


## భారత రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం

ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్ ఆఫ్ ఇండియా.. దేశ పరిపాలనకు గుండెకాయ లాంటిది. సచివాలయాలు ఎగ్జిక్యూటివ్స్‌కి అడ్డా ఐనప్పటికీ, కేంద్ర మంత్రుల డ్యూటీచార్ట్‌లు, ప్రోగ్రెస్ రిపోర్టులూ ఖరారయ్యేది మాత్రం పీఎంఓలోనే. ఇండియన్ సివిల్ సర్వీస్‌కు చెందిన అత్యున్నతస్థాయి అధికారుల మకాం కూడా ఇక్కడే. కేంద్ర మంత్రిత్వశాఖల మధ్య సమన్వయం జరిగేది కూడా ఇక్కడే. దేశ గతిని నిర్దేశించే విధాన నిర్ణ యాలన్నీ పీఎంఓలోనే డిజైన్ అవుతాయి. అవసరమైతే రాజ్యాంగాన్ని మార్చే హక్కు కూడా ప్రధాని చేతుల్లోనే ఉంటుంది. అమెరికా లాంటి అగ్రరాజ్యాల్లో ప్రెసిడెన్షియల్ సిస్టమ్ అమల్లో ఉంటే, ఇండియాలో మాత్రం ప్రైమ్‌మినిస్టర్‌దే సూపర్‌పవర్. దటీజ్ ది బ్యూటీ ఆఫ్ ఇండియన్ డెమొక్రసీ. అటువంటి పీఎంఓకు దశాబ్దాలపాటు నేతృత్వం వహించే అవకాశం దొరికితే.. ఎస్ పీఎంవోకు ఇండియాకు లాంగ్‌టైమ్ కెప్టెన్సీ చేసిన ఘనత దక్కించుకుని ఒకేఒక్కడు అనిపించుకున్నారు నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ.

- సుదీర్ఘ ప్రధానిగా మోదీ రికార్డు
- 4,398 రోజుల నెహ్రూ రికార్డుకు బ్రేక్
- 12 ఏళ్లుగా దేశాన్ని పరిపాలిస్తున్న అధినేత

### నెహ్రు రికార్డ్ ను అధిగమించి..

భారత రాజకీయ చరిత్రలో జూన్ 10న ఒక సరికొత్త అధ్యాయం లిఖితమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించారు. మంగళవారం ఆయన భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పేరిట ఉన్న అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానిగా కొనసాగిన రికార్డును అధిగమించారు. 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోదీ, వరుసగా మూడు సార్లు ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చి 4,399 రోజుల నిరంతర పదవీకాలాన్ని పూర్తి చేశారు. దీంతో నెహ్రూ 4,398 రోజుల రికార్డును బ్రేక్ చేశారు.






2014లో బిగ్గెస్ట్ పొలిటికల్ రెవెల్యూషన్‌ని చూసింది దేశం. 16వ లోక్‌సభ ఎన్నికల్లో తిరుగు లేని మెజారిటీ సాధించిన ఎన్‌డీఏ కూటమి తరపున, మే 26న 15వ ప్రధానమంత్రిగా పదవీప్రమాణం చేశారు నరేంద్రమోదీ.

**తిరుగులేని మెజారిటీ సాధించిన ఎన్డీఏ..**

తర్వాత రెండుసార్లు కూటమి ఘనవి జయం సాధించి, ప్రైమ్‌మినిస్టర్‌గా మోదీ హ్యాట్రిక్ కొట్టారు. పన్నెండేళ్ల పాటు నాన్‌స్టాప్‌గా పవర్లో ఉన్నారు. 2026 జూన్ 10 నాటికి మోదీ 4 వేల 399 రోజులు అధికారంలో ఉన్నట్టు లెక్క. దేశాన్ని ఎక్కువ కాలం ఏలిన పాలకుడిగా అరుదైన, విశిష్ట మైన ఖ్యాతి ఆయనకే దక్కింది. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, సుపరిపాలనకు ప్రజాసేవే పరమావధి అని పేర్కొన్నారు. వినయం, నిబద్ధత, కర్తవ్య నిష్ఠ ఉన్నవారే ప్రజల నమ్మకాన్ని గెలుచుకోగలరని స్పష్టం చేశారు.

### 4,398 రోజుల పాలనలో నెహ్రూ

కాగా, 1952 ఏప్రిల్ 17న మొదటిసారి స్వతంత్ర భారతదేశానికి సార్వత్రిక ఎన్నికలు జరిగి, మే 13న తొలిసారి లోక్‌సభ సమావేశమైంది. అదే రోజు ప్రధానిగా ప్రమాణం చేసిన పండిట్ నెహ్రూ 1964 మే 27... ఆఖరిశ్వాస విడిచేవరకూ పదవిలోనే ఉన్నారు. అంటే, 4 వేల 398 రోజులు నెహ్రూ జమానా నడిచింది. నెహ్రూ మరణంతో కాంగ్రెస్‌లో చీలికల సంక్షోభం వచ్చి, అనివార్య పరిస్థితుల్లో లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధానిగా ప్రమోట్ అయ్యారు. పార్టీ కుదుటపడ్డాక ఇందిరాగాంధీ చేతికి పగ్గాలొచ్చాయి. ప్రధానిగా ఆమె 1966 జనవరి నుంచి 77 మార్చి దాకా పదకొండేళ్ల రెండునెలలు ప్రధాని కుర్చీలో ఉన్నారు. కానీ, ఇందిరాగాంధీ కంటే, నెహ్రూ జమానానే దాదాపు ఏడాది ఎక్కువ. ఇప్పుడు చాచా నెహ్రూ రికార్డు కూడా చెదిరిపోయింది. మోదీ శకం మొదలయ్యాక దేశ రాజకీయ చిత్రమే పూర్తిగా మారిపోయింది. కాంగ్రెస్ విముక్త భారత్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి.




### దేశాధినేతల ప్రశంసలు..

ఈ చారిత్రాత్మక మైలురాయిపై ప్రపంచ నాయకుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే స్పందిస్తూ.. భారత ప్రజలు మోదీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా అభివర్ణించారు. అలాగే పపువా న్యూ గినియా ప్రధాని జేమ్స్ మారాపే మోదీని ఆదర్శ నాయకుడిగా ప్రశంసిస్తూ, పేదరిక నిర్మూలనలో ఆయన పాత్రను కొనియాడారు. ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రధాని కమలా పర్సాద్‌బిస్సేసర్ భారతదేశం ప్రపంచ వ్యవహారాల్లో కీలక స్వరంగా ఎదగడంలో మోదీ నాయకత్వం ప్రధాన కారణమని పేర్కొన్నారు. గత 12 ఏళ్లలో మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం, డిజిటల్ విప్లవం, మౌలిక సదుపాయాల విస్తరణ, అంతర్జాతీయ వేదికలపై ప్రభావం పెరగడం వంటి మార్పులు చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంటోంది. అదే సమయంలో ప్రతిపక్షాలు ఆయన పాలనపై విమర్శలు కూడా కొనసాగిస్తున్నాయి. ఈ మైలురాయితో మోదీ పేరు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఇప్పుడు ఆయన మూడో పదవీ కాలంలో భారత్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.





# సీతాకోకచిలుక.. ఎగిరిపోయింది!

## సినీ దర్శక దిగ్గజం భారతీరాజా ఇక లేరు

స్టూడియో నుంచి ఔట్‌డోర్ షూటింగ్స్ మార్చిన డైరెక్టర్

మట్టిసువాసన, ఆత్మీయ అనుబంధాలతో కొత్త మూవీలు

ప్రతి మూవీలో ఒక కొత్త నటి, నటుడు పరిచయం

దక్షణాది చిత్ర పరిశ్రమలో లెజెండ్రీ దర్శకుడు, 'డైరెక్టర్ల హిమాలయం' అని అభిమానులు ఆప్యాయంగా పిలుచుకునే భారతీరాజా అనారోగ్యంతో బుధవారం (జూన్ 10న) తెల్లవారుజామున కన్నుమూశారు. 84 ఏళ్ల భారతీరాజా కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా గతేడాది తన కుమారుడి మరణం తర్వాత తీవ్ర మనోవేదనకు గురైన ఆయన, అప్పటి నుంచి ఇంట్లోనే ఉంటూ చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఈ రోజు తెల్లవారుజామున చెన్నైలోని నీలాంగరై నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్త తెలిసిన సినీ ప్రముఖులు తమ సంతాపం తెలుపుతున్నారు. తమిళ సినిమాల్లో పల్లెటూరి జీవితాన్ని, అక్కడి సహజమైన అందాన్ని, భావోద్వేగాలను వెండితెర పైకి తీసుకొచ్చిన వారిలో భారతీరాజా మొదటి వ్యక్తి. 'డైరెక్టర్ల హిమాలయం'అనే కీర్తిని పొందినఆయన, కేవలం సినిమాలు తీయలేదు.. తమిళ ప్రజల జీవనశైలి, ప్రేమ, బంధాలు, మట్టి వాసనను ప్రపంచానికి తెలియజేశారు. అలాంటి లెజెండ్రీ డైరెక్టర్ లేరని తెలిసి సినీ అభిమానులు కన్నీరుమున్నీరవుతున్నారు. భారతీరాజ మరణంతో దక్షణాది చిత్ర పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది. సినీప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

### చివరి సినిమా :

2013లో ఆయన తెరకెక్కించిన 'అన్నకోడి' అంతగా అలరించలేకపోయింది. దాంతో దాదాపు ఏడేళ్లు మెగాఫోన్ పట్టలేదు భారతీరాజా. 2020లో ఆయన రూపొందించిన 'మీండుమ్ ఒరు మరియాద్దై' కూడా ఆకట్టుకోలేదు. ఇందులో ఆయనే ప్రధాన పాత్ర పోషించారు.

- తెలుగులో సీతాకోకచిలుకతో ముచ్చెర్ల అరుణ, అలికి కొత్త జీవితం
- దర్శక శిఖరం కన్నుమూతతో శోక సంద్రంలో సినీ ప్రపంచం
- చిరంజీవి, పవన్ , ప్రభాస్, నాగార్జున, ఎన్టీఆర్‌తో సహ ప్రముఖుల సంతాపం
- పూర్తి అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు తమిళనాడు సీఎం, హీరో విజయ్ ఆదేశం




### తెలుగులో సీతాకోక చిలుకతో నంది అవార్డు

భారతీరాజా తెరకెక్కించిన 'పుదియ వార్పుగల్'లో శిష్యుడు భాగ్యరాజ్ హీరోగా నటించగా, రతి అగ్నిహోత్రి నాయిక. ఈ చిత్రం మంచి విజయం సాధించింది. ఇదే కథను భారతీరాజా తెలుగులో 'కొత్త జీవితాలు' పేరుతో రీమేక్ చేసి టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. ఈ సినిమా ద్వారా సుహాసిని తెలుగు చిత్రసీమకు పరిచయమయింది. 'అలైగల్ ఒయివదిల్లై' చిత్రం ద్వారా రాధను నాయికగా పరిచయం చేశారు.ఇదే చిత్రం తెలుగులో భారతీరాజా దర్శకత్వంలోనే 'సీతాకోకచిలుక'గా రూపొందింది. ఈ సినిమా ద్వారా ముచ్చెర్ల అరుణ నాయికగా పరిచయమయింది. ఈ మూవీకి నంది అవార్డు లభించింది. తెలుగులో కార్తీక్ కు ఇదే తొలి చిత్రం. ఇక భారతీరాజా రూపొందించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'టిక్ టిక్ టిక్' కూడా అప్పటి యువతరాన్ని ఆకట్టుకుంది. తెలుగులో "యువతరం పిలిచింది, ఈ తరం ఇల్లాలు" వంటి చిత్రాలు రూపొందించారు. అవి అంతగా ఆకట్టుకోలేకపోయాయి. కృష్ణతో 'జమదగ్ని', చిరంజీవితో 'ఆరాధన' రూపొందించారు భారతీరాజా. ఇవి కూడా అట్టే అలరించలేకపోయాయి. ఆ తరువాత ఆయన మళ్ళీ తెలుగు సినిమాలకు దర్శకత్వం వహించలేదు.భారతీరాజా 'కిళక్కే పోగుం రైల్'ను తెలుగులో బాపు దర్శకత్వంలో 'తూర్పు వెళ్ళే రైలు'గా రూపొందించారు. భారతీరాజా 'మన్ వాసనై' చిత్రం తెలుగులో బాలకృష్ణ హీరోగా 'మంగమ్మగారి మనవడు'గా రూపొందింది. ఈ సినిమా ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే!





### పదహారేళ్ల వయసు సినిమా నుంచి..

1977లో వచ్చిన '16 వయదినిలే' సినిమాతో (తెలుగులో పదహారేళ్ల వయస్సు ) భారతీరాజా తమిళ ఇండస్ట్రీలో ఒక కొత్త విప్లవాన్ని సృష్టించారు. అప్పటివరకు స్టూడియోలకే పరిమితమైన సినిమా షూటింగ్‌ను ఆయన పల్లెటూర్లకు, పచ్చని పొలాలకు తీసుకెళ్లారు. ఆయన సినిమాల్లోని పాత్రలు సాధారణ ప్రజల జీవితాలను ప్రతిబింబించాయి. అందుకే ప్రేక్షకులు ఆయన్ను ఒక దర్శకుడిలా కాకుండా, తమ కుటుంబ సభ్యుడిలా భావించారు. 'కిళక్కే పోగుమ్ రైల్', 'అలైగళ్ ఓయవదిల్లై', 'ముదల్ మరియాద్దైన, మట్టి వాసనై', 'కరుత్తమ్మ', 'కిళక్కు చీమయిలే' లాంటి సినిమాలు ఈనాటికీ ప్రేక్షకుల మనసులో నిలిచిపోయాయి. ముఖ్యంగా ఎంతో మంది నటీనటుల సినీ జీవితానికి పునాది వేసింది కూడా భారతీరాజానే. కొత్త ప్రతిభను గుర్తించి తమిళ సినిమాకు పరిచయం చేయడంలో ఆయన పాత్ర అపారమైనది. ఆయన పరిచయం చేసిన వారిలో చాలా మంది ఆ తర్వాత తమిళ చిత్ర పరిశ్రమలో అగ్ర తారలుగా ఎదిగారు.బంధాలు, మాతృత్వం, ప్రేమ, గ్రామీణ సంస్కృతిని ఆయన తెరపై చూపించిన విధానం ఎన్నో తరాలను ఆకట్టుకుంది.

### నటుడిగా రాజా :

అంతకు ముందు కొన్ని చిత్రాలలో అతిథిగా కనిపించిన భారతీరాజా, మణిరత్నం తెరకెక్కించిన 'యువ' సినిమా ద్వారా నటునిగా మారారు. తరువాత పలు చిత్రాలలో నటించారు. శింబు హీరోగా వచ్చిన ఈశ్వరన్ లో కీలక పాత్ర పోషించి మెప్పించారు. 2022లో వచ్చిన ధనుష్ తీరు సినిమాలో ముఖ్య పాత్ర పోషించి ఆ సినిమా విజయంలో ముఖ్య పాత్ర పోషించారు. భారతీరాజా గురించి మాట్లాడేటప్పుడు, ఆయన సినిమాలే కాదు; ఆయన నిరాడంబరత, మట్టితో పెనవేసుకున్న జీవితం, తమిళ భాష,సంస్కృతిపై ఉన్న ప్రేమ కూడా గుర్తుకొస్తాయి. సినీ పరిశ్రమలో దశాబ్దాలుగా ప్రయాణించిన ఆయన, తన కళ ద్వారా అసంఖ్యాక అభిమానుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. ఒక దర్శకుడిగానే కాకుండా, తమిళ ప్రజల జీవన అనుభూతులను కళా రూపంలో చిత్రించిన సృష్టికర్తగా భారతీరాజా ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఆయన సినిమాలు బతికున్నంత కాలం, తమిళ మట్టి వాసన, పల్లె ప్రజల భావోద్వేగాలు వెండితెరపై ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి





### ఆరు జాతీయ అవార్డులు.. పద్మశ్రీ పురస్కారం

ఆరు జాతీయ పురస్కారాలు, నాలుగు ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డులు, పలు రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నా రాజాను భారతీయ సినీ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా 2004లో భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. నాలుగు దశాబ్దాలకు పైగా తమిళసినీ పరిశ్రమలో తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను అలరించిన భారతీరాజా భారతీయ సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే దర్శకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794